హక్కులు సాధించే వరకూ పోరాడాలి : సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - అరకులోయ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 న ముచ్చంగిపుట్ లో ప్రారంభమైన సిపిఎం ప్రచార బేరి ముగింపు బహిరంగ సభ మంగళవారం అరకులోయలో నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన హక్కులు, చట్టాలు పరిరక్షించుకోవడానికి అల్లూరి స్ఫూర్తితో పోరాడాలని ఆయన అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బిజెపిని గద్దె దించుతేనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపిలు, ఇక్కడ కత్తులు నూరుకున్న కేంద్రంలో మాత్రం బిజెపికి తలవంచి చప్పట్లు కొడుతున్నారని ఆయన అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా ఇదే పద్ధతి అనుసరిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి పంచాన ఉంటారా... ప్రజల పంచాన ఉంటారా... తేల్చుకోవాలని ఆయన అన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారితో కలిసి పని చేస్తామని, మోడీ పల్లకి మోసి వారిపై కూడా పోరాడి పాతి పెడతామని ఆయన అన్నారు. గిరిజనులకు ప్రమాదం పొంచి ఉందని బోయ, వాల్మీకులను, బెంతు, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయత్నం జగన్ ప్రభుత్వం చేస్తుందని ప్రజలు వాటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనుల పట్ల కేంద్రస ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని భవిష్యత్తులో హక్కులు, చట్టాలు రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షించుకోవాలంటే ప్రజల తిరుగుబాటు తప్పనిసరి అని ఆయన అన్నారు. అందుకు ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి ఐక్య ఉద్యమంతో పోరాడి సాధించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో సురేంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వి. అప్పలనర్స, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సత్యనారాయణ, అనంతగిరి జెడ్పిటిసి సభ్యుడు డి. గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు,బోనంగి చిన్నయ్య పడాల్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు, రామారావు, జయ, సన్నిబాబు, హైమావతి, త్రినాథ్, సుందర్రావు, నాగులు, లక్ష్మణ్, పృథ్వీరాజ్, భీమరాజు, సర్పంచులు చిన్నబాబు, మొ స్య,బాలదేవ్, శరబన్న, సత్యనారాయణ, ఎంఎం శ్రీను, రామారావు, రామన్న పాల్గొన్నారు.

నర్సీపట్నం : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చీడిగుమ్మల, యర్రవరం గ్రామాలలో వామపక్షాల" ప్రచారభేరి" కార్యాక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్. బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టు పెట్టి నిరుద్యోగులను గాలికి వదిలేసి కార్పొరేట్ సంస్థలను పెంచిపోసిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని పాడి కట్టండి అంటూ నినాదాలు చేశారు. పేద,మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరలను ఆకాశమునకు అంటుకునే విధంగా ప్రజలపై ధరలు పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. పథకాలు పేరుతో ప్రజలను మభ్యపెట్టి. మరోచేతితో పన్నులు భారం మోపడం సరికాదని బి.జె.పి, వై.యస్.ఆర్.సి.పి పార్టీలను గద్దే దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, డి.సి.హెచ్.క్రాంతి, మండల కార్యదర్శి మేకా భాస్కర్, ఏ.ఐ.వై.ఫ నాయుకులు జి.రాధాకృష్ణ, ఎన్.శ్రీరాంమూర్తి , కె.అప్పలనాయుడు,మర్రి అప్పల నాయుడు, కిల్లాడ రాము,సుర్ల శ్రీరామ మూర్తి పార్టీ కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీల నాయుకులు కదం తొక్కారు. మోదీని గద్దె దించాలన్న నినాదంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు, సిపిఎం నాయుకురాలు బి.రమణి అధ్వర్యంలో వామ పక్షాలు జీవీఎంసీ 97వ వార్డులోని కార్మిక నగర్, గిరి ప్రసాద్ నగర, వన్.టు.త్రీ సుజాత నగర్, టీ జోన్, సి వన్ జోన్ సీటు వెంకటాద్రి నగర్, డాక్ యార్డ్ లేఔట్ తదితర ప్రాంతాలలో వామపక్షాలు పాదయాత్ర నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలను కలిసి బిజేపీ విధానాల ద్వారా రాష్ట్రానికి జరుగుతున్న నష్టాన్ని వివరించారు. జనం తిరగబడకపోతే సమాజానికి పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వెలిబుచ్చారు. అధికారులు స్పందించకపోతే జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయుకులు అసిరి నాయుడు, నారాయణ రావు, రమణ, సిపిఎం నాయుకులు అప్పల నాయుడు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలో పంచదార్ల గ్రామంలో సిపిఎం ప్రచార భేరీ కార్యక్రమంలో

భాగంగా మంగళవారం నాడు సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు,నాయకులు సి.హెచ్.రామకృష్ణ లు ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కరపత్రాలు పంచుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేముడు నాయుడు మాట్లాడుతూ గతంలో ఉపాది కూలీలకు, వేసవి కాలంలో టెంట్ వేసేవారని, త్రాగునీరు,మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచేవారని, వారం వారం పనికి ఎంత కూలీ వచ్చిందో సమ్మర్ అలవెన్సు,ఎంత వచ్చిందో పే స్లిప్ ఇచ్చేవారని ప్రస్తుతం అటువంటిది లేదన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మోడీ పరిపాలనలో మరి ఉపాది కూలీలకు కనీస సౌకర్యాలు అందించక పోగా తొలగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాది కూలీలు పని ప్రదేశంలో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఉపాధి హామీ పథక కూలీలు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలం కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేమల కన్నబాబు, సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ కూలీలను కలిసి కరపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీయాలని కోరారు. గ్రామీణ పేదలకు ప్రాణాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం అటుకు ఎక్కించే ఉద్దేశంతో ఉందని, అందరికి అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని ప్రభుత్వ ఆస్తులన్నింటిని అక్రమంగా కార్పొరేట్లలకు కట్టబెడుతున్నారు. నిత్యవసర సరుకులు, పెట్రోల్, గ్యాస్, డీజిల్, కరెంటు చార్జీల ధరలు రోజు రోజుకు పెరిగి పేద సామాన్య ప్రజలపై మోయలేనంత భారం మోపుతున్నారని, మహిళలకు రక్షణ లేకపోగా దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి సామాజిక న్యాయానికి అందనంత దూరంలో ఉంచిన ప్రభుత్వాలు మనకి అవసరమా అని ప్రజలారా రండి ప్రజాస్వామ్యం పరిరక్షణకు అందరము కలిసి ముందు అడుగు వేద్దాం మన ఐక్యతను పరిరక్షించుకుందాం మన రాష్ట్ర హక్కులను సాదిద్దాం దేశ స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీను,ప్రకాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం చేపట్టిన ప్రచార బేరి కార్యక్రమం మంగళవారం రేపాక లో జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే నెల నాలుగో తేదీన చింతూరులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు పోలవరం నిర్వాసితులకు కాంటూర్ లెక్కలతో పని లేకుండా అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని పునరావాస కాలనీలు త్వరితగతిన పూర్తి చేయాలన ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం

నాయకులు పాయం సీతారామయ్య బాబు బుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : మోడీ హఠావో, దేశ్ కీ బచావో నినాదంతో దేశవ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు నిర్వహిస్తున్న ప్రచార భేరిలో భాగంగా మంగళవారం కంచరపాలెం ఏరియాలో ఉన్న గంగానగర్, గాంధీనగరం, గవర కంచరపాలెం తదితర ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, ఉత్తర నియోజకవర్గం సహాయకార్యదర్శి నెయ్యల నాగభుషణారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల మధ్య మతం పేరు తో విద్వేషాలు రెచ్చగొడుతూన్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ సహజ వనరులను అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్నారని అన్నారు. ఈ నెల 26వ తేదీన కూర్మన్నపాలెంలో పెద్ద ఎత్తున ఉభయ కమ్యూనిస్టు పార్టీల బహిరంగ సభకు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ కంచరపాలెం శాఖ కార్యదర్శి వి.నల్లయ్య, కే. లక్ష్మి, ప్రసాద్, వి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగించండి : సీపీఐ

విశాలాంధ్ర - చోడవరం : నిత్యం ప్రయాణీకులుతో రద్దీగా వుండే చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రజా జీవనానికి అత్యంత ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను తక్షణమే తొలగించాల్సిందిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు రెడ్డిపల్లి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసి కాంప్లెక్స్ ముఖద్వారం (ప్రవేశ ద్వారం) మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, ఫీజు బాక్స్ కిందకి వేలాడుతూ, ఎప్పుడు ఎవరి పై పడుతుందా అన్నంత భయంకరంగా ఉందన్నారు. పట్టణం నడిబొడ్డునే కాంప్లెక్స్ వున్నప్పటికీ విద్యుత్ అధికారులు ప్రజలు, ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. తక్షణమే విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి, ఎటువంటి ప్రాణ, ధన నష్టం సంభవించకుండా ట్రాన్స్ ఫార్మర్ తొలగించాల్సిందిగా కోరారు. విద్యుత్ ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని, వెంటనే అధికారులు స్పందించకపోతే, సీపీఐ. ఆధ్వర్యంలో ప్రయాణికులు, అనుబంధ ప్రజా సంఘాలు తో కలసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడి చేయవలసిన అవసరం ఏర్పడుతుంది అని తెలియజేశారు.

భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు పథకాలు మంజూరు చేయాలి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్రంలో 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ విమర్శించారు. విశాఖ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) సమావేశం అధ్యక్షులు బోర రమణ అధ్యక్షతన సీతమ్మధార జంక్షన్ ఆర్ అండ్ బి పార్కులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ సమయంలో ఎక్కువ ప్రమాదాల జరుగుతున్నాయని అన్నారు. కార్మికులకు కాలు విరిగినా, చెయ్యి విరిగినా, యాక్సిడెంట్ అయినా, బిల్డింగ్ పై నుండి కిందపడి ప్రమాదవశాత్తూ చనిపోయినా.. సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే ఆర్థిక సహాయము అందడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డు పథకాలను మంజూరు చేయకపోవడంవల్ల చనిపోయిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలుచేయాలని అన్నారు. లేకుంటే 2024లో భవన నిర్మాణ కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు ఎస్. సాయిబాబా, డి.భాగ్య నాయుడు, పి.మధు, నగేష్, ఎస్.లక్ష్మణ్, వి.సంతోష్, ఎన్.వాసు, శివ, నాయుడు, జె.కోటేశ్వరరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

సరిలేరు నీకెవ్వరు.....!

ఏయూకి మరో మహనీయుడు - నేడు వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి దాదాపు వందేళ్లు కావస్తుంది. ఈ శతాబ్ద కాలం ఏయూ చరిత్రలో ఎంతోమంది ఆచార్యులు వర్సిటీ వైస్ చాన్సలర్ లు గా సేవలందించారు. 1926 లో యూనివర్సిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి వర్సిటీ ప్రగతి కోసం మాట్లాడాల్సి వస్తే వ్యవస్థాపక వీసీ ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి. ఎస్. కృష్ణ గురించే ఎక్కువగా చెబుతారు. యూనివర్సిటీకి సేవలందించడంలో వారిని మహనీయులుగా పిలుస్తారు. వారి సేవలను ఇప్పటికీ కొనియాడుతారు. ఆ తరువాత కాలంలో అంతటి పేరు ప్రఖ్యాతులు ప్రస్తుత విసి ఆచార్య ప్రసాద రెడ్డి కే దక్కాయి. ఆయన దూరదృష్టి, విద్యార్థుల భవిష్యత్తు, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు, యూనివర్సిటీలో విద్యా పరిశోధన తదితర అంశాలకు సంబంధించి ఆచార్య ప్రసాద రెడ్డి తీసుకున్న పలు నిర్ణయాలు యూని వర్సిటీ ప్రగతికి బంగారు బాటలు వేశాయి. ఏయూలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్య క్రమాలున భూతో.. భవిష్యతి.. అని చెప్పవచ్చు. శతాబ్ద కాలానికి చేరువవుతున్న ఏయూ ప్రగతిలో ఆచార్య ప్రసాద్రెడ్డి బలమైన ముద్రవేశారు అని చెప్పాలి. గతంలో ఎప్పుడూ ఇంత అభివృద్ధి జరగలేదు. భవిష్యత్తులో జరుగుతుంది అనే ఆశ లేదు అనే మాటలు విద్యారంగంలో సర్వత్ర విన పడుతున్నాయి. ఆ ముగ్గురు మహనీయుల మాదిరిగానే దూర దృష్టితో వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి పరంగా చూస్తే వారిని కూడా దాటి ఒక అడుగు ముందుకేసి ప్రస్తుత వీసీ పనిచేస్తున్నారు అంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఒక తపస్వి లాగా నిత్యం యూనివర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి ఆయన పాటు పడుతున్నారు. ఏయూ ఏర్పాటు చేసి 97 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా బుధవారం ఏయూ 98వ వ్యవస్థాపక దినోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా విసి ఆచార్య ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ రుణం కొంతవరకు తీర్చుకోగలిగానని అన్నారు. వర్సిటీ లోని అందరి సహకారంతో టీం వర్క్ గానే ఈ ప్రగతి సాధించామని ఆయన వినమ్రంగా చెప్పారు. ఏయూ సర్వతోముఖాభివృద్ధికి మరింత ప్రణాళిక బద్ధంగా పునరంకితమవుతామని వెల్లడించారు.

వైఎస్ఆర్ బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు ఆర్ఆర్‌విపురంలో ఇటీవల చనిపోయిన కొమ్మోజు శ్రీను దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ భీమా పదివేల రూపాయల చెక్కును జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు అందజేశారు. ప్రభుత్వము నుండి మరో లక్ష రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రానున్నట్లు బెహరా భాస్కర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, నాయుడు, గొంతెన జగదీష్, కేబుల్ శేఖరు, మనోహర్, సురేష్, అడ్మిన్ సెక్రటరీ మూర్తి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో రోగుల సహాయకుల వసతి ఏర్పాటు : మంత్రి విడుదల రజిని

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కె.జి.హెచ్ లో వైద్యం కోసం వచ్చే రోగులతో పాటు వారి సహాయకులకు సౌకర్యవంతమైన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర, ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని తెలిపారు. మంగళవారం ఉదయం కె.జి.హెచ్ లో రూ.50 లక్షలతో ఆధునీ కరించిన 200 పడకల సత్రాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు . రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఏర్పాటు చేసిన వసతి గదులను, బెడ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ రూ.30 లక్షలు కలెక్టర్ సి.ఎస్.ఆర్ ఫండ్ నుండి మరో 20 లక్షలు ఇస్కాన్ సంస్థ అందించిన విరాళాలతో భవనాన్ని ఆధునీకించడం జరిగిందని తెలిపారు. సత్రం చుట్టూ సుందరీకరణ పనులు చేసారని తెలిపారు. ఈ సత్రం నందు 8 బ్లాకులలో ఒక్కొక్క బ్లాక్ కు 25 బెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సత్రాన్ని ఇస్కాన్ సంస్థ వారు నిర్వాహణ భాద్యతలు చేపడతారని, ఒక్కొక్క బెడ్ నుండి రూ. 50/-లు నామినల్ రుసుము వసూలు చేసి మధ్యాహ్నం మరియు రాత్రి బోజనాలు అందించడం జరుగుతాయన్నారు. ఆదునాతన వైద్య పరికరాల సమకూర్చుకొనుటకు హెచ్.పి.ఎల్. సంస్థ కె.జి.హెచ్ తో రూ.2.66 కోట్ల ఎం .ఓ.యు, అదే విదంగా పది ఆదునాతన అంబులెన్స్ లను సమకూర్చుకొనుటకు రూ 2.5 కోట్లతో ఎం .ఓ.యు కుదుర్చుకుందని మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి సత్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తో కలిసి మొక్కల ను నాటారు. అనంతరం నాడు నేడు ద్వారా సత్రం యొక్క పొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఎం .వి.వి.సత్యన్నారాయణ, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.బుచ్చిరాజు, ఎ.పి. ఎం .ఐ.డి.సి, ఇఇ నాయుడు పాల్గొన్నారు.

జిల్లా జేఏసీ అమరావతి యూనిట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా జేఏసీ అమరావతి యూనిట్ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంనకు సంస్థ జిల్లా కార్యదర్శి డి.ఎన్. మూర్తి , హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఎస్.నాని, ఏపీ. లేబర్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రభాకరరావు, సిఐటియుజిల్లా అధ్యక్షుడు అర్.సాంబశివరావు, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ వి.వి.శ్రీనివాసరావు ,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ నుండి వి.దేవి వర ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ నుండి కే. అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రంలో కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జీవిత పరిస్థితి కన్నా సామన్య ప్రజల పరిస్థితి బాగుందని. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారికీ రెగ్యులర్ ఉద్యోగస్తులతో సమానంగా జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, తక్షణం వారి సీనియారిటీ అర్హతను బట్టి వారి సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలని, వారికి జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని ఆయన కోరారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ధర్నా లో 200 మందికి పైగా కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్ని ధర్నాను జయప్రదం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఏపీ జేఏసీ అమరావతి డిమాండ్లను వెంటనే తీర్చాలి అని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ లో ఇంత శాంతియుతంగా ఉండదని ఇప్పటికే ఉద్యోగులు జీతాలు టైమ్ కి జీతాలు పడక ఉద్యోగులను రుణగ్రస్తులను చేసిందని ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చులకన భావంతో చూడటం మానుకోవాలి అని డిమాండ్ చేశారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగింది ముఖ్యఅతిథిగా భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు విచ్చేసారు కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసన సభ్యుల మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను మొట్టమొదటిసారిగా 1993 సంవత్సరంలో ప్రవేశపెట్టారని, నేటికీ 30 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా సర్పంచులకు, సెక్రటరీలకు భాగస్వామ్యులుగా ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని, అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి పంచాయతీలో పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని గ్రామానికి సర్పంచ్ లే సారథులని గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. అనంతరం పంచాయతీలకు ప్రథమ స్థానం నిలిచిన తొమ్మిది పంచాయతీలకు, ద్వితీయ తృతీయ పంచాయతీలకు అవార్డులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, మాజీ గ్రంథాల చైర్మన్ మణిశంకర్ నాయుడు, సర్పంచులు, మహంతి వెంకటలక్ష్మి శివాజీ ,గన్రెడ్డి శ్రీను, లోడగల రమణ, చందక లక్ష్మి, బిఆర్‌బి.నాయుడు,, ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భీమిలి జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - తగరపువలస : తగరపు వలస బైపాస్ రోడ్ లో వెలసిన ఎల్లారమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం జనసేన పార్టీ నాయకురాలు ఒకటో వార్డు అభ్యర్థి పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల హాజరయ్యారు అనంతరం నాయకులతో ఎల్లారమ్మ తల్లిని దర్శించుకుని మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ,కాసేపు నాయకులతో ముచ్చటించారు గుడి వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం వలన భక్తులకు దాహం తీర్చే ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు , ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంకి సహకరించిన ఆలయఉత్సవ కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పరిమి భువనేశ్వరి, శాఖరి శ్రీనుబాబు, దుక్క వెంకటరావు, పరిమి ప్రీతమ్ మీసాల.నాగేశ్వరరావు, తమ్మిన అప్పలరాజు, అక్రమాని దినకర్, పోతిన అనురాధ, సతీష్ శీను, తోమురోతు అప్పలరాజు, సురేష్, స్వరాజ్, శంకర్ రెడ్డి, వెంపాడ లక్ష్మి, జన సైనికులు, వీర మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్నదే జగనన్న ఆశయం : మంత్రి రజిని

విశాలాంధ్ర - పరవాడ : రాష్ట్రంలో పేదలందరికీ కార్పొరేట్ విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని తెలిపారు. జీవీఎంసీ 85వ వార్డు లంకెలపాలెంలో రూ. కోటి 22 లక్షల 97 వేలతో నిర్మించిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడారు. నాడు నేడు పథకం కింద రూ.399 కోట్లతో రాష్ట్రంలో 525 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఒక్కో కేంద్రంలో మొత్తం ఏడుగురు సిబ్బందిని ఏర్పాటు చేసి 38 వేల మందికి వరకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అనకాపల్లి ఎంపీ బి.వి.సత్యవతి మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నవరత్నాలతో అన్ని వర్గాల వారికి చేయూతనిస్తున్నట్లు చెప్పారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 30 ప్రాథమిక, అర్బన్ ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, వీటికి తోడు మరో 42 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జీవీఎంసీ కమిషనర్ సీ.ఎం. సాయి కాంత్ వర్మ, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎ.హేమంత్, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ మున్సిపాలిటీ గాంధీ నగర్ సచి వాలయ పరిధిలో మంగళ వారం నాడు స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్న బాబు) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఇంటికి వెళ్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,సంక్షేమ పథకాలు ద్వారా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందిన ఆర్థిక సహకారాన్ని తెలియపరుస్తూ వైసీపీ గుర్తును మరొక్కసారి గుర్తు చేస్తు రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో మరలా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహసీల్దార్ ఎస్. రాణిఅమ్మాజీ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమా కుమారి, ఎంపిపి బోదెపు గోవింద్, వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కె.త్రినాధ్, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, కౌన్సిలర్లు మరినీశ్వర్రావు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం : దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ పారిశ్రామిక ప్రాంతంలో 63 వార్డు కాకర్లోవ గ్రామంలో జిల్లా సమావేశం జరిగింది. దళిత హక్కుల పోరాట సమితి విశాఖ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ నిర్వాసితులకు ఉపాధి కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి పిలుపునిస్తూ రేపు బుధవారం సాయంకాలం నాలుగు గంటలకు జరగబోయే బహిరంగ సభకు దళిత సంఘాలు డిహెచ్పిఎస్ కమిటీ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న బి.వెంకట్ వై.కనకేశ్వరరావు గాలి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

YELAMANCHILI MUNICIPALITY
TENDER NOTICE

Yelamanchili municipality invited following tenders via 'e' procurement platform for taking up development works under 15th finance commission and GGMP.

Total No.of works	: 14 works (2nd & 3rd Call)
Total Estimate value	: Rs.66.80 Lakhs
Total ECV	: Rs.55.10 Lakhs
BID Starting Date & Time	: 25-04-2023 by 10.30 AM
BID Ending Date & Time	: 02-05-2023 by 03:00 PM

For details logon to www.apeprocurement.gov.in Contact Ph.No: 7337224407, 7337224401

Sd/- TLPSS Krishnaveni
COMMISSIONER
YELAMANCHILI MUNICIPALITY

రూ. 170 కోట్లతో ఏయూలో అభివృద్ధి పనులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టులతో పాటు దాతల సహకారం

విశాలాంధ్ర- విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రూ రూ. 170 కోట్లతో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు కల్పన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య పివిజిడి రెడ్డి వెల్లడించారు. ఏయూలో గత నాలుగేళ్లుగా జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు విద్యా సంబంధమైన ప్రాజెక్టులు తదితర అంశాలపై జరిగిన మీడియా టూర్‌లో భాగంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో పాటు పలు సంస్థలు, దాతల సహకారంతో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. వర్సిటీలో పలు సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున చైర్ ప్రొఫెసర్లు (ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్) లను ఏర్పాటు చేశామన్నారు. వివిధ పరిశ్రమలతో ఉమ్మడి కోర్సులు, విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహణ కోసం పెద్ద ఎత్తున పరిశ్రమలతో ఎంఓయూలు చేసుకున్నామన్నారు. నాస్కామ్ ఐఓటీ సెంటర్, అమెరికన్ హబ్, అవంతి ఫౌండేషన్ మెరైన్ స్కిల్ సెంటర్, ఆ-హబ్ స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్, జెనటిక్, ఫార్మా ఫుడ్ టెస్టింగ్ లేబరేటరీ, ఫుడ్ ఇంక్యుబేషన్ సెంటర్, డాల్బీ అట్మోస్ ల్యాబ్, డిజీ ఫాక్ట్, డ్రోన్స్ టెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వెయ్యి మందికి పైగా వివిధ దేశాల కు చెందిన విద్యార్థులు వర్సిటీలో విద్య నభ్యసిస్తున్నారన్నారు. 72 కంపెనీలతో ఆ-హబ్ పేరుతో టెక్ స్టార్టప్ ఏర్పాటు, నాస్కామ్ సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్, లోకోడ్ అధునాతన టెక్నాలజీ పై విద్యార్థులకు శిక్షణ, ఉపాధి కల్పించే డిజిఫాక్, దేశంలోనే తొలి డాల్బీ అట్మాస్ ల్యాబ్, డ్రోన్ టెక్నాలజీ లో శిక్షణ, పరిశోధన, ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ, ఫుడ్ ఇంక్యుబేషన్ సెంటర్, ఐజడ్ ఫార్మాటెస్టింగ్ లేబరేటరీ, డీఆర్డీఓ ఫుడ్ టెస్టింగ్ లేబరేటరీ, రాంకీ ఫార్మా ఇన్నోవేషన్ సెల్, బయో జెనటిక్ లేబొరేటరీ, కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ నూతన ప్రాజెక్టు, అవంతి సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ ఫర్ మెరైన్ సైన్సెస్, 500 కంప్యూటర్లతో ఆన్లైన్ టెస్టింగ్ సెంటర్ తదితర ప్రాజెక్టులు ఏర్పాటు చేశామన్నారు. రూసా నిధులు, సంస్థలు ఇచ్చే సీఎస్ఆర్ నిధులు, దాతల సహకారంతో కొన్ని భవనాలు నూతనంగా నిర్మించామన్నారు. విద్యార్థిని విద్యార్థులకు పలు హాస్టల్ భవనాలు నిర్మించడంతో పాటు, అధునాతన టెక్నాలజీను ఉపయోగించి కూలిపోయే దశలో వున్న కొన్ని భవనాలు పునర్నిర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా యూనివర్సిటీలో ఉన్న అన్ని హాస్టల్ భవనాలను మరమ్మతులు చేసి ఆధునీ కరించామన్నారు. ఏయూలో దశాబ్దాల కాలంగా నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలను దాతల సహకారంతో అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చా మన్నారు. ఇప్పటివరకు దాతలు రూ. 44 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 66 కోట్లు, నాడు నేడు లో భాగంగా మరో ఐదు కోట్లు, రూసా నిధులు రూ. 28 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 27 కోట్లు మొత్తం 1 రూ. 170 కోట్లు ఈ ప్రాజెక్టుల న్నిటికీ ఖర్చు చేసామన్నారు. భవిష్యత్తులో ఏయూ సమగ్రాభివృద్ధికి మరింత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కే సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, పలువురు అధికారులు, ఆచార్యులు, అనుబంధ కళాశాలల ఆచార్యులు పాల్గొన్నారు.

బాలినేనిపై ఆరోపణలు నిరూపిస్తాం..

రాజకీయ సన్యాసానికి సిద్ధమా : కార్పొరేటర్ మూర్తియాదవ్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమీప బంధువు, ప్రకాశం జిల్లా ఒంగోలు శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన బినామీ అయిన వియ్యంకుడు కుండా భాస్కర్ రెడ్డిల పై చేసిన ఆరోపణలు, ఇచ్చిన ఫిర్యాదులకు కట్టుబడి ఉన్నామని, బాలినేని పై ఆరోపణ నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తారా? అని జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ సవాల్ విసిరారు. మంగళ వారం విశాఖ పౌర గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూర్తి యాదవ్ మాట్లాడుతూ బాలినేని మంత్రి పదవి అడ్డం పెట్టుకొని వియ్యంకుడైన కుండా భాస్కర్ రెడ్డి వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, అటవీ శాఖ భూములు, నీటి పారుదల శాఖ భూములను కబ్జా చేశారని, అక్రమంగా తమ లే ఔట్ లలోకి ప్రభుత్వ భూముల నుంచి వందల కోట్ల విలువైన మట్టిని తరలించి కోట్ల రూపాయల్లో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టారన్నారు. చివరికి దారుణంగా దిగజారి కుండా భాస్కర్ రెడ్డి స్వగ్రామమైన కే బిట్రగుంటలో స్మశాన భూములను కూడా కబ్జా చేసి గోడ కట్టడమే కాకుండా, అత్యంత బలహీన వర్గమైన కుండలు చేసుకుని బతికే కుమ్మర్ల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించి జెసిబి లతో కట్టడాల ను కూల్చి తిరిగి వారినే పోలీసులతో అరెస్టు చేయించారన్నారు. నెల్లూరు జిల్లాలో ఒక ఆక్వా కంపెనీ పైప్ లైన్ కి మీ మంత్రిత్వ శాఖ అనుమతులు అవసరం అయినప్పుడు మీ కుమారుడు ప్రణీత్ పదికోట్ల లంచం డిమాండ్ చేసిన అంశం ముఖ్యమంత్రి వరకూ వెళ్లింది వాస్తవం అవునో కాదో ? బాలినేని సమాధానం చెప్పాలన్నారు. బాలినేని వియ్యంకుడు కుండా భాస్కర్ రెడ్డి అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం చౌడపల్లిలో వేసిన 105 ఎకరాల లేఅవుట్ వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు, అక్రమాలకు చిరునామా, ఈ లేఔట్ ఆనుకొని సర్వేనెంబర్ 220 నుంచి 225 వరకు ఉన్న ఫారెస్ట్ భూములను ఎకరాలలోనే ఆయన కబ్జా చేశారని, సర్వేనెంబర్ 175 లో 4.86 ఎకరాల రెవెన్యూ భూమి, నెంబర్ 174 లో ధర్మకోనేరు చెరువు భూమి కబ్జా గురైంది. 175 నుంచి 174 వరకూ వచ్చే గెడ్డ ను పూడ్చి వేశారన్నారు. దీనిపై నాలుగు వారాల క్రితం సంబంధిత అధికారులు అందరికీ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలేమీ లేవన్నారు. అటవీ శాఖ భూమి కబ్జా అయిందని ఫిర్యాదు చేస్తే అటవీ భూమి ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందని బాలినేని తెలివిగా ప్రశ్నిస్తున్నారని ఆయన మంత్రి గా వున్న సమయంలోనే అటవీ భూముల ను కబ్జా చేయడం, అందులో భారీ గా మట్టి తవ్వడం, ఆ భూమి ని కలిపేసుకుని అక్రమంగా కాంపౌండ్ వాల్ కట్టడం జరిగాయని, నిరూపించేందుకు మేం సిద్ధం అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే వెంగముక్కలపాలెంలో శ్రీకరి ఎంపైర్ పేరిట భాస్కర్ రెడ్డి వేసిన లేఅవుట్లో సర్వే నెం. 77/1 లో 30 సెంట్లు విస్తీర్ణంలోని చెరువు పూర్తిగా అదృశ్యం అయిపోయిందని, సర్వే నెంబర్. 92లో రెండెకరాల ఆర్ అండ్ బీకి చెందిన రెవిన్యూ పోరంబోకు భూమి కబ్జా చేశారు. లేఅవుట్ కు అనుకొని ఉన్న సర్వే నెంబర్. 93 లోని రెండెకరాల వాగు పోరంబోకు ను ఆక్రమించి ల్యాండ్ స్లయిడింగ్ చేశారన్నారు. ఈ లే ఔట్ లో నాలుగు ఎకరాల కు పైనే ప్రభుత్వ భూముల కబ్జా జరిగిందని, పల్లం భూముల్లో వేసిన లే ఔట్ ఎత్తు పెంచేందుకు, చెరువును పూడ్చేందుకు లక్షన్నర యూనిట్ల మట్టిని సర్వే రెడ్డి పాలెం, ఎర్రజర్ల నుంచి అక్రమంగా తరలించారన్నారు. లే ఔట్ కు నీటి వసతి లేకపోవడంతో ఎర్రజర్ల ,మంగళాద్రి పురం చెరువుకొమ్మపాలెం గ్రామల సర్వేనెంబర్ 61, సర్వేనెంబర్ 349 358, సర్వేనెంబర్ 282లలో భూములు కొనుగోలు చేసి అందులో బోర్లు వే సి నీటిని తరలించే ప్రయత్నం చేశారని, ఇందుకోసం 7 కిలోమీటర్ల పైప్ లైన్ కూడా వేశారన్నారు. వాల్టా చట్టానికి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ పనులపై మార్చి 27వ తేదీన అక్కడ ప్రజలు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు అందరికీ ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, భారీ అక్రమాలపై దాని వెనుక బాలినేని ప్రమేయం లేదనే నమ్మాలా? భాస్కర్ రెడ్డి వెనక బాలినేని లేకపోతే ప్రభుత్వ అధికారులు ఈ అక్రమాలకు కొమ్ము కాసేవారేనా? లే ఔట్ నిబంధనలకు ఉల్లంఘించిన ఈ రెండింటి అనుమతులను రద్దు చేసి నిబంధనల ప్రకారం భాస్కర్ రెడ్డి పై భూకబ్జా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

28న వారపు సంత వేలం

విశాలాంధ్ర - హుకుంపేట : మండలం కేంద్రం పరిధిలో గల హుకుంపేట గ్రామ పంచాయితీ కేంద్రంలో శనివా రం జరుగు వారపు సంత వేలం పాట జరుగుతుందని స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28-04-2023 శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు స్థానిక గ్రామ పంచాయితీ కార్యాల యంలో నందు జరగనున్నదని కావు న స్థానిక గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న సంబందించిన ఆసక్తి గల యువత రెండు రోజులు ముందుగా రిజిస్టరేషన్ ఫీజ్ రూ"5000 రూపాయులు చెల్లించి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సచివాల యం కార్యదర్శి ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు, సుజాతనగర్, 496 సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం సందడిగా సాగింది. వార్డు వైసీపీ అధ్యక్షుడు మెంటి మహేష్ అధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయుకులు పర్యటించి ప్రజలను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివ రించారు. కరపత్రాలు పంపిణీ చేసి సంక్షేమం, అభివృద్ధిపై జనానికి అవగాహన కల్పించారు. స్థానికులు వైసీపీ నాయ్కెకులకు ఘన స్వాగతం పలికి మద్దతు వలికారు. కార్యక్రమంలో వైసీపీ నాయుకులు స్వామి నాయుడు, మజ్జిరఘు, అప్పలరాజు, నూకరాజు, ఉదయ్ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మలేరియా నిర్మూలనకు కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారులు అనిల్ కుమార్, ధనలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా మండలకేంద్రం రేఖపల్లిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నుండి రేఖపల్లి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిలోని భాగంగా దోమ తెరలు వాడండి దోమల నుండి విముక్తి పొందండి నీటి నీళ్లవలు లేకుండా చేయండి ఫ్రైడే డ్రైడే ఇంట బయట పరిశుభ్రత పాటించండి అంటూ నినాదలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్‌వి.పున్నమ్మ ఎంటిఎస్. రాజేష్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ బజారు రామారావు ఎఎన్ఎం.పద్మావతి, చంద్రమ్మ ఆశాలు పాల్గొన్నారు.

పిజ్జా హట్ సరికొత్త ప్రచారం

విశాలాంధ్ర / విశాఖపట్నం : భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన, విశ్వసనీయమైన పిజ్జా కంపెనీ పిజ్జా హట్ ప్రతి కస్టమర్ మూడ్‌కు అనుగుణంగా రకరకాల రుచులలో పది కొత్త పిజ్జాలను పరిచయం చేయబోతోంది. చీజీ కంఫర్ట్ ఫుడ్ లేదా ఉల్లాసకరమైన స్పైసీ కిక్, ఏదైనా సరే, వినియోగదారుల టేస్ట్‌బడ్స్‌ని మాత్రమే కాకుండా వారి మనసుని కూడా సంతృప్తి పరిచేందుకు మెగాస్టార్ సైఫ్ అలీ ఖాన్ ఇంకా షెహనాజ్ గిల్‌లతో చమత్కారభరితమైన "మూడ్ బదలె, పిజ్జా బదలె " ప్రచారం మొదలు పెట్టింది. ఇది మన మూడ్‌లు ఎప్పుడు ఎలా మారుతున్నాయో ఇంకా దానితో పాటు మన తినాలనే కోరిక ఎలా మారుతుందో హైలైట్ చేస్తుంది. ఈ సరికొత్త రేంజ్ భారతదేశంలోని 800 స్టోర్స్‌లో అందుబాటులో ఉంది. కేవలం రూ. 299కే రెండు పర్సనల్ పాన్ పిజ్జాస్ డైన్-ఇన్, టేక్ అవే, హెూం డెలివరీ ద్వారా పొందవచ్చు.

ఉత్తమ పంచాయతీగా ఆనందపురం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో ఏర్పాటు చేసిన పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పచ్చదనం పరిశుభ్రత విభా గంలో ఆనందపురం పంచాయతీకి ప్రథమ అవార్డ్ లభించింది ఈ సందర్భంగా సర్పంచ్ చందక లక్ష్మిని భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు సమక్షంలో సన్మానం చేయడం జరిగింది, సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీలో తడి పొడి చెత్తలకు వేరే వేరేగా సామాగ్రిని ఏర్పాటు చేశామని అందువల్ల పంచాయతీలలో చెత్త తో కూడిన వ్యర్థాలు తగ్గాయని తెలిపారు తమ పంచాయతీకి ఈ అవార్డు రావడం వల్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

108లో ప్రసవం, తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర / మారేడుమిల్లి : మండలానికి చెందిన గిరిజన మహిళకు పురిటి నొప్పులు అధికంగా రావడంతో 108 లో రంప చోడవరం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవం జరిగింది సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ పరిధిలోని బంధ గ్రామానికి చెందిన సాధల విజయలక్ష్మి కి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం ఉదయం తీసుకొచ్చారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీని పరీక్షించి కాన్పు కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు 108 లో రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికంగా రావడంతో 108 సిబ్బంది టెక్నీషియన్ ప్రేమ్ కుమార్ సిబ్బంది తమ వైద్య సేవలు అందించగా ప్రసవం జరిగింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

40వ వార్డులో ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఎకేసీ కాలనీలో మంగళవారం ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు జీవీఎంసీ బయాల్జిస్ట్ చక్రవర్తి పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జోన్ - 5 కమీషనర్ ఆర్జీవీ క్రిష్ణ, బయాల్జిస్ట్ చక్రవర్తిలు పాల్గొని మలేరియా నివారణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా ఈ ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహణ కల్పించడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశ్యమన్నారు. ప్రవంచవ్యాప్తంగా, 106 దేశాల్లో 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడుతున్నారని 2012లో మలేరియా వలన 6,27,000 మంది మరణించారని మరణించినవారిలో ఎక్కువగా ఆఫ్రికన్ పిల్లలే ఉన్నారన్నారు. 2007లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్యదేశాలన్ని కలిసి ఈ ప్రవంచ మలేరియా దినోత్సవాన్ని ఏర్పాటుచేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్ తో పాటు శానిటరీ ఇనిస్పెక్టర్లు సచివాలయం సెక్రటరీలు, మలేరియా సూపర్ వైజర్లు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ వాలెంటీర్లు పాల్గొన్నారు.

ఇంత కన్నా చేతగాని తనం మరొకటి లేదు

మాజీ ఎంఎల్‌సి మాధవ్ అక్షేపణ

విశాలాంధ్ర - గాజువాక : సింహాచలం అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లలో యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందిందని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీఎమ్మెల్సీ పివియన్ మాధవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సారి చందనోత్సవ ఏర్పాట్లు అధ్వాన్నంగా నిర్వహించారన్నారు. గర్భాలయంలో పోలీసుల జులుం ఎక్కువైందని ధ్వజమెత్తాహరు.గర్భాలయంలో ఆచారాలను మంటగలిపారని ఆవేదన వ్యక్తం చేసారు. క్యూలైన్లలో భక్తుల అవస్థలు చూస్తుంటే ఆవేదన కలిగేవిధంగా ఉందన్నారు. కనీసం త్రాగునీరు కూడా అందుబాటులో లేదన్నారు. సామాన్య భక్తులను దేవుడికి దూరం చేసేలా వ్యవహరించారన్నారు.అధికార యంత్రాంగానికి , దేవాదాయా శాఖ వారికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం దురదృష్టకరమని ఆరోపించారు. గతంలో వలే స్వచ్చంద సేవా సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థల య్కొక్క సలహాలను, సూచనలను వారి సేవలను వినియోగించుకోవడంలో విఫలం చెందిందన్నారు.వీవీఐపీ పేరుతో 1500 రూపాయల పాసులు అధికంగా ముంద్రించి సామాన్య భక్తులకు అంతరాయం కలిగే విధంగా చేసారన్నారు. వైపల్యాలకు కారణాల పై సమగ్ర దర్యాప్తు చేసి అధికారులపై చర్యలు చేపట్టాలని మాధవ్ డిమాండ్ చేసారు.

జూ పార్కు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం యువతి మృతి

విశాలాంధ్ర బ్యూరో -విశాఖపట్నం : జూ పార్క్ ఎదురుగా ఉన్న కంబాల కొండ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు సారిక సునీత ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తుంది. లారీ జాతీయ రహదారిపై నిలిపివేసి డ్రైవర్ పారిపోవడంతో కాసేపు ఉద్రికత వాతావరణం నెలకొంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భూ సేకరణ పై సత్యనారాయణపురంలో గ్రామసభలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురం హెచ్/ఓ తుమ్మపాల సంపతిపురం గ్రామలలో శ్రీ బాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణము కోరకు భూములను భూసేకరణపై ఇటీవల ప్రకటించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లో వచ్చిన తప్పులు సవరణలు చేయుటకొరకు సంబంధిత రైతులు, నుండి అభ్యంతరములను స్వీకరించుటకు గ్రామ సభలను సత్యనారాయణపురం, సంపతిపురం గ్రామాల రైతులతో మంగళవారం నాడు గ్రామ సభను నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, శ్రీమతి కె.రమామణి అధ్యక్షతన జరిగిన సభలలో ఆమె మాట్లాడుతూ. రైతులు తమ అబ్యంతరంలను ఇవ్వాలని అదేవిధముగా తమ ఫీల్డ్ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. ఈ గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్ డి లివింగ్ స్టన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొండబాబు, బాస్కరావు, రైతులు, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ-స్థాయి ప్రజా ప్రతినిధులు,ఇంజనీరింగ్ సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కొండబాబు, బాస్కరావు అసిస్టెంట్ ఇంజనీర్, పిఐపిఎల్ ఎంసి విశాఖపట్నం వారు పాల్గొన్నారు.

చేతి బోరు ప్రారంభించిన కార్పొరేటర్ రౌతు

విశాలాంధ్ర - పరవాడ : జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం స్మశాన వాటికలో నూతనంగా ఏర్పాటు చేసిన చేతి బోరును మంగళవారం కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్రి వీధిలో జరుగుచున్న డ్రైనేజీ పనులను, శివాలయం జంక్షన్ వద్ద హైమాస్ట్ రింగు లైట్స్ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు మచ్చా శివకుమార్, నాయకులు పిల్లా నూకరాజు, బొండా రామానాయుడు, కరణం అప్పారావు, మజ్జి శ్రీనివాస్, పిల్లా మధు, జాజుల చిన్న, జాజుల జనార్దన్, కె.రామకృష్ణ, మచ్చ కుమార్, పిల్లా సతీష్, ఎర్రా కోటేశ్వరరావు, చేసెట్టి సత్యారావు, ఆళ్ల సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్కరకు రాని ఆర్వో ప్లాంట్... స్వచ్ఛ నీరు కు ప్రజలు దూరం

విశాలాంధ్ర - దేవీపట్నం : రోజు రోజుకి పెరుగుతున్న జనాభా ను దృష్టిలో పెట్టుకొని ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు అప్పటి రాజ్యసభ సభ్యురాలు రత్నాబాయి ప్రజల ఆకాంక్షలు తాగునీటి అవసరాలు తీర్చేందుకు తన రాజ్యసభ నిధులు రూ. ఐదు లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్వో ప్లాంట్ ఇప్పుడు మనుగడలో లేక అలంకార ప్రాయంగా మారింది. అల్లూరి సీతారాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు పేట లో 2012-13 సంవత్సర కాలంలో సుమారు ఐదు లక్షలు రాజ్యసభ నిధులతో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను నిర్మించారు. ప్రారంభంలోనే పురిటి నొప్పులు అన్నట్టు నిర్మాణంలో అనేక ఒడుదుడుకుల మధ్య నిర్మాణానికి నాలుగేళ్ల కాలం పట్టగా ప్రజల ఒత్తుడులతో ఎట్టకేలకు పూర్తి అయ్యింది. ప్రారంభం తర్వాత ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటంలో మున్నాళ్ళ ముచ్చటగా మారి అనతికాలంలోనే నిర్వహణ లోపంతో మూటపడింది. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చవల్సిన అధికారులు నిమ్మకు నీరెట్టినట్టు వ్యహరించటం తో నిర్వహణ లోపంతో మున్నాళ్ళ ముచ్చటగా మారి పూర్తిగా మూతపడింది. పెరుగుతున్న జనాభా కు అనుగుణగా ప్రజల తాగునీటి అవసరాలు తీర్చవల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

మలేరియా నిర్మూలన అందరి బాధ్యత

విశాలాంధ్ర - కోటవురట్ల : మలేరియా నిర్మాణాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కే వెంకటాపురం పిహెచ్సి వైద్యాధికారి ఎస్ సంతోష్ కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిశుభ్రత దోమల నిర్మూలన కోసం పంచాయతీ పాలకవర్గాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ గోవిందరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టులో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : ముంచింగిపుట్ మండలం దోడి పుట్టు, వసనుగుమ్మా పంచాయితీ పరిధిలోగల గోతోర్ముందా దొడిపుట్టు సిందిపుట్టు,పనస గ్రామంలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాంగీ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో వెళ్లి నువ్వే మా నమ్మకం జగనన్న స్టిక్కర్ ఇంటింటి అతికించే కార్యక్రమం చేసామన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయా గ్రామాల ప్రజలకు వివరించమని ఆయన అన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యమన్నారు,గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రతి ఒక్కరు గుర్తించుకుని రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కె వసంత. కిరసాని మిల్కీ లతో పాటు గృహ సారథులు బుడియ రఘు నాయకులు శివ సుఖదేవ్ పాల్గొన్నారు.

తునికాకు పెండింగ్ బోనస్ డబ్బులు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని ములకనపల్లి పంచాయతీ పరిధిలోని వీర పావన్న కుంట. గొల్లగూడెం గ్రామాలలో సిపిఎం, సిపిఐ ప్రచార బేరి బృందం ఆద్వర్యంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశాలను సంద ర్శించారు. తునికాకు కార్మికులకు 2012- 2019 సంవత్సరంలో ఉన్న పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను తక్షణమే చెల్లించాలని, తునికాకు కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని, బోనస్ డబ్బులు ఎప్పటివప్పుడు కల్లాల్లోనే చెల్లించాలని. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జీవో నెంబర్ 52ని రద్దు చేయాలని కలపటం వల్ల మేము చాలా నష్టపోతున్నామని ప్రచార బేరి బృందం ముందు ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు పెరిగిన నేపథ్యంలో తునికాకు 50ఆకుల కట్ట ధర 5 రూపాయలకు తగ్గకుండా ధర చెల్లిస్తేనే కార్మికులకు గిట్టుబాటు అవుతుందని తెలిపారు. కార్మికులకు బోనస్ కూడా కల్లాల్లోనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2012 నుండి2019 వరకు ఉన్న పెండింగ్ బోనస్ డబ్బులు ఇంత వరకు చెల్లించలేదని గుర్తు చేశారు. ఆదివాసీల రెండో పంటగా భావించే తునికాకు సేకరణ ద్వారా వేసవిలో గిరిజనులకు ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు... గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వవలసినవి ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే గిరిజనులు 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోయ వాల్మీకి బెంత్ ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో కలిపే తీర్మానాన్ని రద్దు చేయాలని ఆదివాసి జాతులు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు.సవలం. మారయ్య. సోయం. భద్రయ్య. రవ్వ. దుర్గారావు. రవ్వ. దూలయ్య. శేషయ్య. శేఖర్ కారం. కన్నయ్య. సుమన్. రత్తయ్య సృష్టి తిరుపతయ్య. ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా,మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మంగళవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మిస్సింగ్ కేసులు, సాధారణ మరణాల కేసులు ఇతర నేరాలుగా పరిణామం చెందే అవకాశం ఉన్నందున దర్యాప్తు అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోక్సో కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిర్ణీత సమయంలో చార్జ్ సీట్ వేయాలన్నారు. గంజాయి కేసుల్లో ఉన్న నిందితులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం ద్వారా పీ.డీ యాక్టు నమోదు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.అధికారులు సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, తగాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు తో పాటు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం మరియు రోడ్డు భద్రత నియమాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించటం, ఇంటి తలుపులు తెరిచి ఆదమరిచి నిద్రించడం జరుగుతోందన్నారు. దొంగలు అదునుగా తీసుకొని చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రి పగలు గస్తీలలో అనుమానాస్పద వ్యక్తుల ను ఫిన్స్ పరికరం ద్వారా తనిఖీ చేస్తూ, సంబంధిత వ్యక్తికి నేరచరిత్ర తెలుసుకోవడం ద్వారా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.స్పందన ఫిర్యాదు దారుల సమస్యలు ప్రాముఖ్యతనిచ్చి, నిర్ణీత సమయంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.దత్తత గ్రామాల కానిస్టేబుల్స్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల గ్రామాల నుండి వచ్చే సమాచారంపై అధికారులు త్వరితగతిన స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్య నారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ మహేశ్వరరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ కె.ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, అప్పలనాయుడు, సతీష్ ఎస్సైలు భీమరాజు, రఘువర్మ జిల్లా సిఐలు , ఎస్సైలు సమావేశంలో పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 26-4-23 బుధవారం సాయంత్రం 4 గంటలకు కూర్మన్నపాలెం వద్ద జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం ప్రచార భేరీలో భాగంగా కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ 2021 జనవరి 27న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా గడచిన ఎనిమిది వందల రోజులుగా రిలే నిరాహార దీక్షలతో ప్రతిఘటిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని ఏమి పట్టించుకోకుండా అమ్మకానికి మొగ్గుచూపడం చూపడం తీవ్ర అభ్యంతరకమని ఆయన అన్నారు. ఈ కర్మాగారం కోసం ఈ ప్రాంతంలో భూములు దారా దత్తం చేసిన నిర్వాసితులకు ఉపాధి కల్పించవలసిన బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకోవడం అన్యాయమని ఆయన అన్నారు. నేటికీ సుమారు 5000 ఉద్యోగాలు కర్మాగారంలో కాళీ ఉన్న ప్రభుత్వం దీనిపై అలసత్వం వహిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కనుక ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమంలో భాగంగా 26న జరిగే బహిరంగ సభ ద్వారా ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తారని ఆయన అన్నారు. దీనిలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొని ప్రసంగిస్తారని ఆయన అన్నారు. కనుక ఈ సభను జయప్రదం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయిలో ఉత్పత్తిని చేయలేకపోతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం ప్లాంట్ ఉత్పత్తులకు అవసరమైన ముడి పదార్థాలను ఇవ్వడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని దీనికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వామపక్ష పార్టీలు ప్రజా ఉద్యమాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, ఏఐటియుసి ఉపాధ్యక్షులు జె రామకృష్ణ, సిఐటియు నాయకులు వి ప్రసాద్, సిపిఐ నాయకులు తాండ్ర కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆర్ఐఓకి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర - విశాఖ : ప్రభుత్వ నిబంధనలను పట్టించు కోకుండా ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు చదువు పేరుతో ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపా యలు వసూలు చేయడం చాలా దారుణమని ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు అన్నారు. ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్ఐఓ) ఉమారాణిని ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు మర్యాద పూర్వ కంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన అనంతరం విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా రెండవ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తూ విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫల మయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్ఐఓ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, నాయకులు ఆదారి మనోహర్, బోర కిరణ్ పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయ మరమ్మతులకు సహకరించండి

విశాలాంధ్ర - గాజువాక : సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యాలయం అభివృద్ధికి సహకరించాలని నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఈ మేరకు 72 వ వార్డు సీపీఐ శాఖ స్పందించింది. కార్యాలయ మరమ్మతుల నిమిత్తం కొంత మొత్తం వార్డు కార్యదర్శి అప్పారి విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి జి.ఆనంద్ గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణకు అంద చేసారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఐ పార్టీ సభ్యులంతా విరాళాలు అందజేయాలని మరోమారు పిలుపు నిచ్చారు.

మా భూములకు నష్ట పరిహారం అందించండి

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో దోనివాని లక్ష్మిపురం గ్రామానికి చెందిన కొంతమంది రజకుల దోనివాని లక్ష్మిపురం గ్రామంలో సర్వేనెం 85 రు య 3.08 ట్లు భూమిలో బట్టలు ఉతుకుకొంటూ జీవినం సాగిస్తున్నామని ఇటీవల ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం మా రజకుల ఇప్పించాలని కోరతూ ఇన్‌చార్జ్ తహశీల్దార్ నీరజకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎల్‌పురం గ్రామంలో సర్వేనెం 85రులో య 3.08 ట్లు భూమిని బాపట్లకు చెందిన కొడవటిపూడి రత్తయ్య మా రజక వృత్తి చేసుకొని జీవించమని య 3.08 ట్లు భూమిని దానంగా ఇచ్చారని తెలిపారు. ఆనాటి నుండి మేము ఆ భూమిలో బట్టలు ఉతుకుకొంటూ జీవినం సాగిసున్నామని, ప్రభుత్వం వైజాగ్ చెన్నై కారిడర్ ఇండ్రస్టీయల్ కారిడర్ నిమిత్తం భూములకు సేకరి స్తున్నారని ఈ భూమికి ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం మా దోనివానిలక్ష్మిపురం గ్రామానికి చెందిన రజకుల సమస్య ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, ఎం.దుర్గా ప్రసాద్, ఎం.దేవుడు, జి.మూలయ్య, ఎం.ఆదియ్య, పి.వీరన్న, బి.మన్నియ్య, పి.అప్పారావు పాల్గొన్నారు.

దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - సీలేరు : దోమల వల్లే కలిగే వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విద్యార్థులతో కలిసి దారకొండలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు కలుగుతాయని ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతంలో దోమల వల్ల అత్యధికంగా మలేరియా జ్వరాలు ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఎపెడమిక్ సీజన్ కావడంతో పలుచోట్ల మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయి అన్నారు. చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని, మలేరియా నిర్ధారణ అయితే క్రమంగా మందులు వాడాలన్నారు. చలి జ్వరాన్ని నిర్లక్ష్యం చేయరాదు అన్నారు. దోమల మందు పిచికారి చేయించుకోవడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమ తెరలను వినియోగించడం వల్ల దోమ కాటుకి, వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ పోతురాజు, సిహెచ్ఎన్ రాణి, నాగమణి, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - జీకే వీధి : బడి బయట బాలికలను గుర్తించి కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో చేర్పి స్తున్నామని ఆ విద్యాలయాల జిల్లా జీసిడివో సూర్య కుమారి అన్నారు. జీకే వీధి మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యా లయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఎస్ఓ ఎం ఉష ను విద్యాలయం స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో బడి బయట ఉన్న విద్యార్థి దశ బాలికలను గుర్తించి పాఠశాలలో చేర్పించుకావాలని ఉపాధ్యాయిని లకు ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. బడి బయట ఉన్న విద్యార్థి దశ బాలికలను, చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించాలని ఎస్ఓ ఉష, ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉష తోపాటు విద్యాలయంలోనే ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర - యస్. రాయవరం : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మండలంలో సర్వసిద్ధి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో ప్రజలకు అన్ని సమస్యలే అని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి వలన అన్ని రంగాల్లో అభివృద్ధి వెనుకబడిదని విమర్శించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, తమ్మపాల నాగేశ్వరరావు, కందుల వేంకటేశ్వర రావు, గుర్రం రామకృష్ణ, పల్లెల బుజ్జి, గుండుబోలు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా మన్యప్రగతి చారి ట్రబుల్ ట్రస్ట్ సేవలు

విశాలాంధ్ర - హుకుంపేట : ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికి మన్య ప్రగతి చారిట్రబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది. మండలం లోని తీగలవలస పంచాయితీ జంగంగరువు గ్రామానికి చెందిన మర్రి కామరాజు వ్యవ సాయ పనుల నిమిత్తం కొండపైకి వెళ్లి ప్రమాదవశత్తు పడిపోయాడు. దీంతో తన కుడి కాలుకు బలమైన గాయలు పడి తీవ్ర అస్వస్థతకు గురై యాడు. మరో వైపు తన భార్య కళా వతీకి ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రికి వెళ్లడానికి వాళ్ల దగ్గర డబ్బులు లేక ఇంట్లోనే పరిమితం అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మర్రి కామయ్య ఆశయ సాధన సమితీ సభ్యులు, మన్యప్రగతి ట్రస్ట్ ప్రతిని ధులకు సమాచారం అందించగా ట్రస్ట్ తరవున ఆటోను పంపించారు. ఈ మేరకు స్థానిక ఎంపిటీసీ కొర్ర నాగరాజు, మర్రి కామయ్య ఆశయ సాదన సమితీ సభ్యులు కొంతమేర ఆర్థిక సహాం చేసి పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

సీతాపురంలో చలి వేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఎటపాక : ఏటపాక మండలం, సీతాపురం గ్రామం లో బాచినేని మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో తన సతీమణి అయిన దివంగత మాజీ ఎంపిటిసి సభ్యురాలు బాచినేని శ్రీదేవి,తన మామ గ అయిన చంద్రు రాధాకృష్ణ జ్ఞాపకార్థం గా చలివెంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివెంద్రాన్ని స్థానిక సర్పంచ్ మోసం రాజులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కడియాల వేంకటేశ్వర రావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ వేసవి దృష్ట్యా దహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని, వేషవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సీనియర్ నాయకులు నలజాల శంకర రావు, యాటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, యటపాక మండల కార్యదర్శి గొల్లపల్లి అప్పల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్, పూరీటి వేంకటేశ్వర రావు, మాచినేని రాజేష్, ఏపూరి వెంకన్న, పాటి చలపతి, దండ ముడి రాంబాబు, అపకా రాంబాబు, గోళ్ళ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ డ్రైనేజీ లను మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కనకమహాలక్ష్మి

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం మేజర్ పంచాయితీలో పబ్లిక్ డ్రైనేజీ లను మూసివేసి, ప్రజారోగ్యాన్ని భంగం కలిగిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమహాలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ. అనుబంధ ప్రజా సంఘాల వారితో కలసి పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై మంగళవారం వారు పరిశీలించారు. చీడికాడ రోడ్డులో పూర్ణ థియేటర్ పక్కన ఉన్న పబ్లిక్ డ్రైనేజీ (పారిశుధ్య) కాలవను మూసివేసి ఆ ప్రాంతంలో నివసించే ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్న డిస్పోసబుల్ యజమాని దౌర్జన్యాన్ని అరికట్టాలన్నారు. పబ్లిక్ డ్రైనేజీ మూసివేయడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ, అంటు వ్యాధులు కలిగించే క్రిములతో ప్రజారోగ్యానికి ఆటంకం కలిగిస్తుందని తెలిపారు. చిన్న పాటి వర్షం వచ్చినను చోడవరం - చీడికాడ రోడ్డులో నడిచెడి పాదచారులకు, పాఠశాల విద్యార్థులకు, ఆ ప్రాంతం లోని నివాసితులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే పంచాయతీ, పారిశుద్ధ్య అధికారులు తగిన చర్యలు చేపట్టి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించా ల్సిందిగా సీపీఐ మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమహాలక్ష్మి, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పంచాయతీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు.

వేడుకగా మోదకొండమ్మ అమ్మవారి అనుపు మహొత్సవం

విశాలాంధ్ర - పాడేరు : చింతల వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి అనుపు మహొత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారు పుర వీధుల్లో ఊరేగారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో పాడేరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గిరిజనులపై ఎల్లవేళలా మోదకొండమ్మ అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. అమ్మవారి చల్లని దీవెనలు ఆశీస్సులతో గిరిజనలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆశించారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం యస్. రాయవరం సమీపంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగు తున్నాయి. యస్. రాయవరం రెవెన్యూ పరిధిలోని పెన్నరం రామ చెరువు నుంచి రాత్రి సమయంలో మట్టి తవ్వకాలు చేపట్టి రవాణా చేస్తున్నారు. రాత్రి సమయంలో అధికారులు రాని ఉద్దేశంతో మట్టి ని ట్రాక్టర్ల పై రవాణా చేయడం జరుగుతుంది. అయితే ఈ మట్టి తవ్వకాలు కోసం చెరువు గట్టును కొంత మేర తవ్వడం జరిగింది. అనుమతి లేకుండా అక్ర మంగా తరలిస్తున్న ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఎఈ చిన్నారావు వివరణ కోరగా మట్టి తవ్వకాలు పై తమ దృష్టికి వచ్చిందని దీనిపై చర్యలు తీసుకుంటామని అలాగే పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎఈ తెలిపారు.

ప్రతీ రైతు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రతీ రైతు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవేసి లేకపోతే రైతు భరోసా కోల్పోతారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న స్థానిక సచివాలయాలకు వెళ్లి ఈకేవైసి చేసుకోవాలని, లేకపోతే రైతు భరోసా పొందలేరని చెప్పారు.

మలేరియను పూర్తిగా అరికడదాం



విశాలాంధ్ర - రాజవొమ్మంగి : ప్రపంచ మలేరియ దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి వైద్యసిబ్బంది ప్రధాన రహదారి గుండా మలేరియను పూర్తిగా అరికడ దమంటూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలివద్ద మానవహారం చేపట్టి దోమతెరలు వాడదం, మలేరియను నిర్మూలిద్దామని, చిన్న దోమ పెద్ద ముప్పంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లిఖిత మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చీడిపల్లి ప్రసాద్,గొడుగు నాగవాసు, చింతల నానిబాబు ఏఎన్ఎంలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జీవీఎంసీ కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మని కలిసిన కె.కె రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇటీవల జీవీఎంసీ కమిష నర్‌గా బాధ్యతలు చేపట్టిన సి.ఎం.సాయికాంత్ వర్మని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజక వర్గ కార్పొరేటర్లతో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్,బర్కత్ అలి, కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి,ఆళ్ళ లీలావతి, శ్రీనివాస్,పి.ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి, వావిల పల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజని, కె.వి.యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు ఇంచార్జ్ లు నీలి రవి, పీలా వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గండిగుండంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - భీమిలి : ఆనందపురం మండలం, గండిగుండం గ్రామ పంచాయతీలో, వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గండిగుండం గ్రామ సచివాలయం వద్ద 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి గండేడ్ శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కంటి వెలుగుతో అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచిత ఆపరేషన్లు కళ్ళజోళ్ళు అందించబడుతున్నాయన్నారు. రెటీనా వంటి ప్రాబ్లెమ్ ఉన్న వారికి ఉచితంగా హాస్పిటల్ కి తీసుకువెళ్లి ఆపరేషన్ కూడా చేయటం జరుగుతుందన్నారు. అవసరమైన సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసు, డాక్టర్ కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మౌలాలి, హెల్త్ విసిటర్ గంగా భవాని, ఏఎన్ఎం రాజ్య లక్ష్మి ఇతర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

షాక్ కొట్టిన విద్యుత్ బిల్...!

నిరుపేదలకి రూ. 52 వేల రూపాయలు విద్యుత్ బిల్లా

విశాలాంధ్ర - చింతపల్లి : కేవలం ప్రభుత్వం అందించే పెన్షన్ పై ఆధారపడి జీవించే వృద్ధ దంపతులకు 52 వేల రూపాయల విద్యుత్ బిల్లు రావడంతో ఆ నిరుపేద వృద్ధ దంపతులు ఆశ్చర్యం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే అల్లూరి జిల్లా చింతపల్లి మండలం పెదబరద గ్రామం లో వృద్ధాప్యంలో ఉన్న పోటుకూరి సత్తి కొండ, రాములమ్మ దంపతులు పూరిగుడిసెలో నివసిస్తున్నారు ప్రక్కనే నివాసముంటున్న కుమారుడు లోవరాజు నూతనంగా నిర్మించిన ఇంటికి సత్తిపండు పేరు మీద మీటర్ ఉంది ఆ మీటర్ పై బయట ఒక బల్బ్, లోపల ఒక బల్బ్ మాత్రమే ఉన్నాయి. సాయంకాలం సమయంలో భోజనం చేసేటప్పుడు మాత్రం ఒక గంట విద్యుత్ వినియోగించే ఆ కుటుంబానికి 52 వేల రూపాయల విద్యుత్ బిల్లు రావడంతో, విద్యుత్ పై వాడే టీవీ గాని, ఫ్యాన్ గాని, ఫ్రిజ్ గానీ లేని తమకు ఇంతటి బిల్లు రావడం ఆందోళనకు గురి చేసిందని ఆ వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ లేనిదే పూట గడవని తమకు ఇంత ఎక్కువ మొత్తంలో విద్యుత్ బిల్లు రావడం ఆశ్చర్యంతో పాటు ఆందోళన కలిగించిందన్నారు సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కోరుతున్నారు. అధిక మొత్తంలో వస్తున్న విద్యుత్ బిల్లు కారణంగా 45 సంవత్సరాలు దాటిన. తాను వైయస్సార్ చేయూతను కోల్పోవడం జరిగిందని రాములమ్మ వాపోయింది

విద్యా విధానంలో లలిత కళలు ఒక భాగం కావాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : విద్యార్థులకు తమ విద్యా విధానంలో లలిత కళలును ఒక భాగంగా చేసినప్పుడే విద్యార్థులకు భారతీయ సంస్కృతి, కళలు, ఆచారాలు వంటి వాటిపై పూర్తి అవగాహన పెంపొందించు కుంటారని ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రొఫెసర్ అభిలాష్ పిళ్ళై శ్రీ ప్రకాష్ విద్యార్థులతో తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ఇతర దేశాలకు నేడు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రఖ్యాత నటి, జిల్ మిల్ హజారికా మాట్లాడుతూ విద్యతోపాటు నాట్యం, అభినయం తదితర రంగాల నందు యువత ఆసక్తి చూపాలని తద్వారా మన సాంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించగలమని తెలిపారు. కార్యక్రమంలో ఇన్నోవేటివ్ థియేటర్ డైరెక్టర్ డాక్టర్ తూము శివప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వీర్రాజు, డైరెక్టర్ హెచ్ఆర్ డాక్టర్ వివిఎస్ బి.బంగార్రాజు, వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెలే ఫాల్గుణ



విశాలాంధ్ర - హుకుంపేట : అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవా రం మండలంలోని రాప పంచాయితీ లివిటి, గొందిరావ, బురదగుమ్మి, సరియపాలం గ్రామల్లో ఆయన సంద ర్శించారు. ఈ నేపథ్యంలో 205 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఆయ గ్రామల్లో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామల్లో డ్రైనేజి, మంచి నీరు సమస్యలను తీర్చాలని విన్నవించగా ఎమ్మెల్యే స్పందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామల అభివృద్ధికి ప్రభు త్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంద న్నారు. ఇప్పటివరకు అన్ని గ్రామల్లో మంచినీరు, రోడ్లు సమ స్యలు తీర్చా లని అన్నారు. కొద్ది రోజుల్లో అన్ని సమస్యలు తీరుస్తామని అన్నారు. ఈ కార్య(కమంలో ఎంపిపి కూడా రాజుబాబు, జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం, మండల అధ్యా క్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, ఎంపిటీసి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ బి రవిప్రసాద్, సర్పంచులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మలేరియా పై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర/మారేడుమిల్లి : మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఎల్లప్పుడూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక సర్పంచ్ ,కొండా జాకోబ్ పిలుపునిచ్చారు.జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నివారణ పలు అంశాలపై మాట్లాడారు. జాతీయ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం మారేడుమిల్లి లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హరికృష్ణ ఆధ్వర్యంలో మరియు సిబ్బంది గ్రామంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు .మన చుట్టుపక్కల పరిసరాల్లో ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలన్నారు.జ్వరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అలాగే ప్రతి ఒక్కరు దోమతెరలను వినియోగించు కోవాలన్నారు.ఈ, కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాదులపై అప్రమత్తం

ఐటీడీఏ పీఓ వి.అభిషేక్

విశాలాంధ్ర - పాడేరు : కీటక జనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. మలేరియా నివారణ మనందరిపైనా ఉందన్నారు. మంగళ వారం ప్రప్రంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మలేరియా నివారణపై అవగాహనా ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మలేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. దోమల పెరుగుదలను అరికట్టడానికి డ్రైడేలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. శుక్రవారం, సోమవారం, బుధవారాలలో డ్రైడే పాటించాలని స్పష్టం చేసారు. ఏదో ఒక పనిచేసామని కాకుండా క్రమశిక్షణతో పక్కాగా నివారణ చర్యలు చేపడితే ప్రజలను మలేరియా బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. దోమ తెరల వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీని అంబేద్కర్ కూడలి నుండి ఐటీడిఏ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై తహశీల్దార్ విచారణ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తామరం 129 సర్వే నంబర్లు ఉన్న భూమికి రహదారి కల్పించాలని స్పందనలో రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు చేసిన భూమిని పరిశీలించారు. సర్వే చేసి రిపోర్టు అవ్వాలని సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట సర్వేయర్ శ్రీరామ్‌మూర్తి, వీఆర్వో నూకరాజు పాల్గొన్నారు.

నిర్మాల్య చందన లెక్కలన్నీ విష్ణు మాయ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిర్మాల్య చందన విక్రయాలు అంటే మాకు తల నొప్పి అని అది కారులు అంటున్నారు. నగరంలో ఉన్న రెవెన్యూ , పోలీస్ , ఇతర విభాగాల అధికారులు మాకు అన్ని ప్యాకెట్లు కావాలి , ఇన్ని ప్యాకెట్లు కావలి అంటూ వారి వారి అధికారిక లేఖలు పట్టుకుని దేవస్థానం అధికారుల చుట్టూ ప్రయత్నం చేస్తూ వారి పనులు వారు కానిస్తున్నారు . అధికారికంగా గడచిన 2019 లో 118.4 కేజీలు, 2020 లో 114 కేజీలు, 2021 లో 97 కేజీలు, 2022లో 99.3 కేజీలు చందనం నిర్మాల్యం జరిగింది. ఈ ఏడాది 118 కేజీలు వచ్చినట్లు, అది కాస్త 100 నుండి 97 కేజీలు ఫైనల్ గా అదికారులు లెక్క తేల్చి నట్లు అంతా విష్ణు మాయ అంటూ గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇంకా చందన ప్రసాదం ఎప్పుడు నుండి భక్తులకు విక్రయిస్తారో అధికారులు ప్రకటించ లేదు. ఇందువలన ఆలయ అధికారులు చందన విక్రయాలు అంటే మాకు తలనొప్పి అని అంటున్నారు. స్వామిపై ఉన్న చందనం అంతగా ఎండిపోవటం కలయ లేక విష్ణుమాయా అన్న విషయం తేలాల్సి ఉంది అని కొందరు ఉద్యోగులు, స్థాని కులు అంటున్నారు . ఎంతపోని ఎండలు ఎక్కువైనా స్వామివారిపై ఉన్న చందనం సుమారు వందల కేజీలకు పైగా ఎండిపోవటం ఎంతవరకు సబబు అని ఉద్యోగులు గుసగుసలు ఆడుకుంటున్నారు. స్వామివరిపై ఉన్న చందనం నీటిలో కలుపుకొని త్రాగితే శరీర రుగ్మతలు రావని భక్తుల ప్రగాడ విశ్వాసం . అదేవిదంగా ఆచందనం నుదు టిపై బొట్టు పెట్టుకుని ఎక్కడిపైనా, ఏదైనా కార్యంపై బయటకు వెళితే ఆకార్యామి దిగ్విజయంగా నేరవుతోందని భక్తుల నమ్మకం . అదేంటండి ఆపేపర్‌లో ఇలా ఆటివిలో అలా అని భక్తులు ఎవరైనా అధికారులను అడిగితె అందుకు సంబంధిత అధికారులు ఆ పేపర్, మీడియా విలేఖరులకు వేరే పనేమీ లేదండి అంటూ ఎంతసేపు మా ఆలయం పైనే వార్తలు వ్రాస్తారు అని కార్యనిర్వాహణాధికారులను పక్కతోవ పట్టించిన సందర్భాలు ఉండవచ్చునేమో?. ఒక వేలా ఏ ఉన్నతాధికారి అయినా స్వామివారి చందనం పై వచ్చిన వార్తల పై ఆరాతిస్తే ఆ అధికారికి, ఆయనతోపాటు వచ్చిన వారందరికి స్వామివారి చందనం ఇచ్చి వారిని శాంత పరచి, శాంతిచేసి సాగనంపటం జరుగుతోంది . అంత పవిత్రమైన చందనం పై ఆలయ ఉన్నతాధికారులు స్వామివారి చందనం పై ప్రత్యేక దృష్టి సారించాలని భక్రులతో పాటు ఉద్యోగులు స్థానిక భక్తులు కోరుకుంటున్నారు.